# మాజీ సైనికుల సంక్షేమం కోసం భారత రక్షణ మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న ముఖ్యమైన పాలసీల అమలు, పథకములు మరియు విధానపర నిర్ణయములు

**మాజీ సైనికులు మరియు వారి కుటుంబముల సంక్షేమము మరియు ఉపశమనమునకు మాజీ సైనిక సంక్షేమ శాఖ గత ఎనిమిది సంవత్సరాలుగా ఈక్రింద తెలుపబడిన ముఖ్య విధాన నిర్ణయములు తీసుకొనుటతో పాటు అనేక పథకములు కూడా ప్రవేశ పెట్టింది:-**

**<u>పింఛను:</u>**

- మాజీ సైనికులు ఎంతో కాలముగా డిమాండ్ చేస్తున్న ఒక ర్యాంకుకు ఒకే పింఛను విధానము అమలుకు భారత ప్రభుత్వము చారిత్రాత్మక నిర్ణయము తీసుకుంటూ 07 నవంబర్ 2015 న ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు అనుగుణముగా ప్రభుత్వము 17.10.2018 న ఒక వేతన సమన్వయ పట్టికను ఉత్తర్వుల ద్వారా విడుదల చేసి 4, 5, 6 వ వేతన కమిషన్ లో రిటైర్ అయిన సాయుధ దళాల సిబ్బందికి అంతేకాక 3 వ వేతన కమిషన్ లో రిటైర్ అయిన నావికాదళ సిబ్బందికి కూడా కాల్పనిక ప్రామాణిక వేతనమును నిర్ణయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయము ప్రకారము దేశ వ్యాప్తంగా అర్హత గల 25 లక్షల మండి మాజీ సైనికులలో 20,60,220 మంది మాజీ సైనికులు ప్రయోజనము పొందటం జరిగింది. ఇందు కొరకు ప్రభుత్వానికి రూ.10795.4 కోట్ల రూపాయలు వ్యయము అయినది.

- ఇదే కాకుండా 2006 సంవత్సరానికి ముందు రిటైర్ అయి గౌరవ ప్రధముగా హానరరీ నాయబ్ సుబేదార్ ర్యాంకు హోదాను పొంది రిటైర్డ్ అయిన హవల్దారు ర్యాంకు వరకు గల సైనికులకు కూడా ఫిబ్రవరి 2020 లో ఈ ప్రయోజనము కల్పించారు. సుమారు 75,250 మంది హవల్దారు మరియు క్రింది స్థాయి ర్యాంకు వరకు గల మాజీ సైనికులు ఈ ప్రయోజనము పొందటంతో దీర్ఘకాలముగా పెండింగ్ లో ఉన్న అంశము పరిష్కృత మయింది.

- అంతే కాకుండా ఇప్పటి వరకు 7 సంవత్సరముల పై బడి సర్వీసు పూర్తి చేసి సర్వీసులో ఉండగానే మరణించిన లేదా వివిధ కారణముల చేత పరిగణన లోనికి రాని సర్వీసును పూర్తిచేసిన సాయుధ దళాలకు చెందిన మాజీ సైనికులకు చెల్లిస్తున్న హెచ్చింపు చేసిన సాధారణ కుటుంబ పింఛను విషయములో ఆ సర్వీసు నియమమును మినహాయిస్తూ 7సంవత్సరముల కాలపరిమితి పూర్తిచేయలేక పోయిన ప్పటికీ ఆయా మాజీ సైనిక కుటుంబాలకు ఫించను వర్తింపచేస్తూ భారత ప్రభుత్వము కీలక నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా రక్షణ దళాలకు చెందిన ఉద్యోగులలో ఎవరైనా 01.10.2019 కి 01 అక్టోబర్ 2019 ముందు పది సంవత్సరములు సర్వీసు పూర్తి చేయలేక పోయినప్పటికీ అంతేకాక 7 సంవత్సరములు నిరంతర సర్వీసు పూర్తి చేయలేక పోయినప్పటికీ అటువంటి త్రివిధ దళాలకు చెందిన మాజీ సైనికుల కుటుంబములకు కూడా ఫించను ప్రయోజనము ప్రభుత్వం అమలు చేయు చున్నది.

- మాజీ సైనిక కుటుంబాల అన్నిరకాల పింఛను సమస్యలు త్వరితగతిన పరిష్కరించటానికి "**పింఛను సమస్యల పరిష్కార విభాగము**"ను ఏర్పాటు చేయుట జరిగింది. దీని ద్వారా 97% పింఛను సమస్యలు పరిష్కారము అయినవి. సంభందిత కార్యాలయములతో రెగ్యులర్ గా సంప్రదింపులు, అనుసరణలు జరుపుతుండుట వల్ల మరియు ప్రతి వారం సమీక్షల వల్ల ఇది సాధ్యమయింది. ఈ విభాగము ఏర్పాటు ముఖ్య ఉద్దేశ్యము ఎటువంటి ఫించను సమస్య అయినా సరే ప్రస్తుత టెక్నాలజీ సహాయముతో కేవలం 30 రోజులలో పరిష్కృతం చేయటం. ఇటువంటి పింఛను సమస్యల పరిష్కారానికి 2014 సంవత్సరములో 87 రోజులు కాలము పట్టేది. 2018 సంవత్సరములో 25 రోజులలో పరిష్కారము అయ్యేవిధముగా చర్యలు తీసుకోవటం జరిగింది. గత 2020-21 సంవత్సరములో కేవలం 21 నుండి 27 రోజులలో వ్యవధిలో పరిష్కారము చేయటమైనది. సంభందిత రాజ్య సైనిక బోర్డు మరియు జిల్లా సైనిక బోర్డులతో అనుసంధానమవుతూ సమిష్టికృషి జరిపటం వలన మరియు మాజీ సైనికులతో నేరుగా మాట్లాడి వారితో మమేకమై వారి సమస్యలు విని అర్ధం చేసుకొనుట వలన ఈ పింఛను సమస్యలు సత్వర పరిష్కారమగుటకు వీలు కలిగింది.

- పింఛనుదారుల విషయంలో భారత ప్రభుత్వము తీసుకున్న మరొక ముఖ్య నిర్ణయము ఏమిటంటే గ్రాట్యుటీ, సమీకరించిన ఫించను విలువ, ఎక్స్ గ్రేషియా మొదలగు ప్రయోజనములు పొందుటకు ఫించను దారుడు ఇంతకు మునుపు భౌతికంగా లేదా బయో మెట్రిక్ ద్వారా సమర్పిస్తున్న జీవన ధృవీకరణ పత్రము విషయంలో వెసులు బాటు కల్పిస్తూ స్పర్శ్ (SPARSH) అనే క్రొత్త విధానము ద్వారా చెల్లింపులు సులభతరం చేయటం జరిగింది.

- అంగవైకల్యము కలిగిన సంతానము లేదా తోబుట్టువు కూడా కుటుంబ పింఛను పొందుటకు అర్హత కలిగి ఉన్నారు. ఐతే అటువంటి వారి నెలసరి ఆదాయము వారు అందుకుంటున్న ఫించను కాకుండా పింఛనుపై కరువుభత్యము తో కలిపి రూ.9000/- కు మించరాదు. అయితే ఈ సీలింగ్ ను కూడా రక్షణమంత్రిత్వ శాఖ 28-09-2021 తేదీ లేఖ ద్వారా ఆదాయపరిమితిని పెంచారు. దీని ప్రకారము అంగవైకల్యము కలిగిన కుటుంబ సభ్యులు జీవితాంతము కుటుంబ పింఛను పొందుటకు అర్హులు. మరణించిన ఉద్యోగి యొక్క చివరి జీతములో 30% మరియు కరువుభత్యము పొందగలరు. ఈ అవకాశము 08-02-2021 నుండి అమలులో ఉంటుంది.

- 7 వ వేతన కమిషన్ అమలు తరువాత అత్యధిక వేతనము రూ.2,50,000.00 కు పెంచ బడింది. తదనుగుణంగా పింఛనులు మరియు పింఛనుదారుల సంక్షేమ విభాగము (DoP&PW) అత్యధిక కుటుంబ పింఛను పరిమితిని సాధారణ సర్వీసు పింఛను అత్యధిక రేటు x 50 శాతము నకు పెంచింది. ఈ పెంచిన కుటుంబ పింఛనును అర్హత గల కుటుంబ సభ్యులకు ప్రతీ నెలా చెల్లించబడుతుంది. ఉదాహరణకు అత్యధిక కుటుంబ పింఛను రూ. 1,25,000.00 (2,50,000 X 50%) మరియు సాధారణ కుటుంబ పింఛను రూ.

75,000.00 (2,50,000 X 30%) తేదీ 01.01.2016 నుండి చెల్లించబడుతుంది. భారత ప్రభుత్వము కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ ఉత్తర్వుల ద్వారా త్రివిధ దళాలకు చెందిన పింఛనుదారులందరికి 01.01.2016 తేదీ నుండి వర్తింప చేసారు

- మాజీ సైనికులు మరియు వారికుటుంబ సభ్యుల వద్ద నుండి వచ్చు పింఛను మరియు కుటుంబ పింఛను సమస్యల సత్వర పరిష్కారానికి ఒక పోర్టల్ ను Raksha Pension Shikayat Nivaran పేరు మీద 14.01.2022 న ప్రారంభించుట జరిగింది. దీని లాగిన్ ఐ డి. (htpps://rakshapension.desw.gov.in). మాజీ సైనిక సంక్షేమ శాఖ ద్వారా సత్వర పింఛను సమస్యల పరిష్కరిస్తున్నారు. పింఛను సమస్యల దరఖాస్తుదారుల సౌలభ్యము కొరకు ఈ పోర్టల్ ద్వారా వారి సమస్య నమోదు కాబడి వారి మొబైల్ నంబరుకు SMS ద్వారా మరియు వారి ఈ మెయిల్ కు ఎప్పటికప్పుడు సమాచారము మరియు వారి దరఖాస్తు యొక్క స్టేటస్ తెలియ జేయ బడుతుంది. వారి పింఛను సమస్యల సత్వర మరియు నాణ్యమైన పరిష్కారానికి వారి వద్ద నుండి కావలసిన సహకారము కూడా తెలియ జేయబడుతుంది.

## సంక్షేమం:

- సాయుధ దళాల పతాక నిధికి జనవరి 2022 లో 2021—22 ఆర్ధిక సంవత్సరానికి రూ.320 కోట్లు కేటాయించారు. మే 2018 నుండి చెల్లింపు నకు పెండింగ్ లో ఉన్న 1.58 లక్షల విద్యా విషయక దరఖాస్తులకు గాను రూ.284 కోట్లు మరియు ఫిబ్రవరి 2020 నుండి చెల్లింపు నకు పెండింగ్ లో ఉన్న 7583 వివాహ గ్రాంటు దరఖాస్తులకు గాను రూ.36 కోట్ల చెల్లింపు నకు గాను ఈ మొత్తం కేటాయించ బడింది. మొత్తం 1.66 లక్షల మాజీ సైనిక కుటుంబాలు ప్రయోజనము పొందారు.

- ఆర్మీ బేటిల్ కేజుయాలిటీస్ వెల్ఫేర్ ఫండ్ (ABCWF) నిధి యొక్క పేరును అర్మ్డ్ ఫోర్సెస్ బేటిల్ కేజుయాలిటీస్ వెల్ఫేర్ ఫండ్ (AFBCWF) గా మార్చి ఆర్థిక ప్రయోజనములను భారత వైమానిక దళము మరియు నావికా దళము నకు చేందిన యుద్ధ వీరులకు మే 2020 నుండి వర్తింపజేసారు. అదనపు ఎక్స్ గ్రే షియా మొత్తమును 2 లక్షల నుండి 8 లక్షలకు పెంచారు. అదే విధముగా యుద్ధంలో 60 శాతము లోపు గాయపడిన సైనికులకు ఒక లక్ష నుండి 4 లక్షలకు పెంచారు.

- ప్రధాన మంత్రి ఉపకార వేతనం సంవత్సరానికి రూ.24000 నుండి రూ. 30000 కు బాలురకు పెంచబడినది మరియు బాలికలుకు సంవత్సరానికి రూ.27000 నుండి రూ. 36000 పెంచబడినది. ఈ పెంపుదల 2019- 20 ఆర్ధిక సంవత్సరము నుండి వర్తింప చేయబడుతుంది.

- 100% వికలాంగులైన మాజీ సైనికుల లేదా వారి వితంతువుల పిల్లలకు రక్షణ మంత్రిత్వ శాఖ మాజీ సైనికుల సంక్షేమ నిధి నుండి ఇచ్చే ఆర్ధిక సహాయమును ఒక్కొక్క పిల్ల వానికి నెలకు రూ.1000 నుండి రూ.3000 వరకు పెంచడమైనది. ఈ పెంపుదల ఆగస్టు ఒకటవ తేదీ నుండి అమలు చేయడమైనది.

- నేరుగా లబ్ధిదారులకు బదిలీ చేసే విదానాన్ని విజయవంతముగా (DBT) భారత్ మరియు UMANG అనబడే మొబైల్ పోర్టల్ ను కేంద్రీయ సైనిక్ బోర్డు ప్రారంబించినది.

- మాజీ సైనికుల యొక్క సంక్షేమ వ్యవహారాలను చూసుకొనుటకు అరుణాచల్ ప్రదేశ్ మరియు లడాక్ కేంద్ర పాలిత ప్రాంతాలలోని రాజ్య సైనిక బోర్డులు వారి రాష్ట్రములో ఒక కూటమిని ఏర్పాటు చేసినారు.

- చెషైర్ హోమ్ లో చూడబడుచున్న కుస్టు, మానసిక వికలాంగులు, దీర్ఘకాలికమైన వ్యాది గ్రస్తులు మరియు క్షయ కలిగిన వారికి వార్షిక గ్రాంటును రూ. 9000 నుండి రూ.15000 వరకు పెంచడమైనది. ఈ పెంపుదల 01-04-2021 నుండి డిల్లీ , లక్నో, డెహ్రాడూన్ ల లోని చెషైర్ హోమ్ లలో అమలు చేయడమైనది.

**<u>పునరావాసము</u>**

- ప్రభుత్వ శాఖ వారు మాజిసైనికులకు సెక్యూరిటి సంబంధిత ఉద్యోగ అవకాశాలు మాత్రమే కాకుండా సాంకేతిక సేవల విభాగాలలో కూడా ఉద్యోగ అవకాశాల కల్పన గురించి అన్వేషిస్తుంది. డిజిఆర్ గుర్తింపు పొందిన మాజిసైనికుల కార్పొరేషన్ ద్వారా మాజిసైనికుల సిబ్బందిని ప్రభుత్వ సంస్థలలో సాంకేతిక సేవల లో పెంచుటకు డిజిఆర్ పథకాల పనితీరు గురించి డి.06-02-2020 న సూచనలు ఇవ్వటం జరిగినది.

- ముందస్తు పదవీ విరమణ చేసిన తక్కువ కాలము సర్వీసు ( SSC ) అధికారులకు, వారి ప్రాధమిక సర్వీస్ కాలము ముగిసిన తరువాత మాజీసైనిక హోదా కల్పించుట గురించి ది.16.02.2020 న ఒక ప్రకటన చేయడము జరిగినది. దీని కారణముగా తక్కువ కాలము సర్వీస్ నియామకాల భర్తీ మరింత ఆకర్షణీయముగా వుంటుంది.

- ఎంతో కాలముగా అపరిశికృతముగా వున్నటువంటి సైనిక హోదా ఉపయోగించుకొనుట గురించి ముందస్తు పదవీ విరమణ చేసిన తక్కువ కాలము సర్వీసు (SSC) అధికారులకు సైనిక హోదా ఇచ్చుటకు ప్రభుత్వము అంగీకరించినది. మాజీ సైనిక హోదా కల్పించే విషయములో పూర్వము ది. 27-07-1983 న ఇచ్చిన ప్రభుత్వ ఉత్తరువులను సవరించి ది. 23-03.2021 న నూతనముగా ఇచ్చిన ఉత్తర్వుల ద్వారా తక్కువ కాలము సర్వీస్ చేసిన SSC అధీకారులకు మాజీ సైనిక హోదా కల్పించబడినది. ఈ విధమైన నిర్ణయము తీసుకొనుట ద్వారా ఆసక్తి కలిగిన యువతకు మరియు అప్పటికే సర్వీస్ లో వున్న అధికారులకు మంచి ప్రోత్సాహకముగాను మరియు ఆకర్షణీయముగా వున్నధి.

- DGR గుర్తింపు పొందినటువంటీ సెక్యూరిటి సంస్థలకు మరింత పారదర్శకముగాను మరియు పోటితత్వము పెంపొందించే విధముగా సంయుక్తముగా నవీకరించబడిన సూచనలు చేయడము జరిగినది

మరియు సేవల రుసుమును తగ్గించుట CPSE's మీద మరింత భారము పడకుండా చేయడము జరిగినది.

**<u>ఆరోగ్య సంరక్షణ</u>**

- ప్రభుత్వం 2019 లో భారత దేశము మరియు నేపాల్ ల లో నివాసముంటున్న అస్సామ్ రైఫిల్స్ పించనుదారులైన మాజిసైనికులకు మరియు వారి కుటుంబ సభ్యులకు విరాళ ఆరోగ్య పధకమును (ECHS) మంజూరు చేయటం జరిగినది. ఈ పధకమును రెండవ ప్రపంచ యుధ మాజిసైనికులకు,

- అత్యవసర నియామక అధికారులకు (ECO,s), షార్ట్ సర్వీస్ చేసిన SSC అధీకారులకు మరియు మార్చ్ 2019 లో ముందస్తు పదవీ విరమణ చేసిన తక్కువ కాలము సర్వీసు ( SSC ) అధికారులకు, వర్తింప చేసినారు. కుటుంబ సంక్షేమము మరియు ఆరోగ్య మంత్రిత్వ శాఖ OM తేదీ.01-01-2020, MoD ఆదేశం తేదీ. 08-07-2020 ఉత్తర్వులను అనుసరించి అనారోగ్యులైన ECHS లబ్దిదారుల కుమారుల వయస్సు 25 సంవత్సరములు దాటినప్పటికి కొన్ని షరతులకు లోబడి కుటుంబ సంక్షేమము మరియు ఆరోగ్య మంత్రిత్వ శాఖ OM తేదీ.07-05-2018 ప్రకారము వైద్య సహాయము పొందుటకు అనుమతించినారు.

- కోవిడ్-19 ను దృష్టిలో వుంచుకుని కరోనా వైరస్ వ్యాపించే అవకాశము ఉన్నందున ECHS లబ్ది దారులందరూ ECHS polyclinic వద్దకు వచ్చే రద్దీని తగ్గించేందుకు, ఎక్స్ సర్వీసుమెన్ కాంట్రిబ్యూటరి హెల్త్ స్కీమ్ (ECHS) నుండి పునః ఆదేశము లేకుండానే మందులు కొనుగోలు చేయుటకు మరియు వారు మందుల కొరకు పెట్టిన ఖర్చులను రాబట్టు కొనుటకు ఆ సంవత్సరమంతా ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా ప్రత్యేక మంజూరు ఆదేశములు ఇవ్వటం జరిగింది.

- మాజీ సైనికుల సహకార ఆరోగ్య పథకము స్వతంత్ర సాధారణ ఆసుపత్రి (ECHS) నందు అందుబాటులో లేని మందులు మరియు తిను బండారాలు బహిరంగ మార్కెట్ లేదా అంగడి నుండి కొనుగోలు చేయుటకు మరియు ఆ ఖర్చులు రాబట్టుకొనుటకు అనుమతితో కొనుగోలు చేసే సమయము పూర్వము 15 రోజులు ఉన్నటువంటిది 30 రోజులకు పెంచినారు మరియు సాధారణ పరిస్థితులలో మందులు ఒకేసారి కొనుగోలుచేసే విలువ గరిష్టంగా రూ.25000/- వుంది, అదే విధంగా ప్రత్యేక పరిస్థితులలో మందులు ఒకేసారి కొనుగోలుచేసే పరిమితి విలువ రూ. 75000/- ఉన్నది. క్యాన్సర్ వ్యాధి మందులు కొనుగోలు గరిష్టవిలువ రూ.2 లక్షల నుండి రూ. 5 లక్షలు ప్రతి ఒక్క సారి.

హిమాచల్ ప్రదేశ్ మరియు ఒరిస్సా రాష్ట్రాల లోని వెనుకబడిన మరియు దూరప్రాంతాల లో వున్న అత్యధిక ECHS లబ్ధిదారుల కు మరియు వారి సౌలభ్యముకొరకు రెండు నూతన ప్రాంతీయ కేంద్రాలను Yol నందు మరియు భువనేశ్వర్ నందు 2021 నుండి ప్రారంభించినారు.